క్లుప్తంగా

పోలేరమ్మ దేవతకు ప్రత్యేక పూజలు

పెద్దారవీడు: మండలంలోని సానికవరంలో గ్రామ దేవత అల్లూరి పోలేరమ్మకు భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఇళ్ల నుంచి మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకొని అమ్మ వారికి నైవేద్యం, కాయకర్పూం చెల్లించారు. అమ్మవారిని పట్టు వస్త్రాలు, ఆభరణాలు, పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి మొక్కుబడులు ఉన్న భక్తులు జం తువులు బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

కందుకూరు వీరేశలింగానికి ఘన నివాళి



కందుకూరు వీరేశలింగం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీవో

తాళ్లూరు: కందుకూరు వీరేశలింగం సంఘ సం స్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి..అని ప్రతి ఒక్కరూ ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీడీఓ దారా హనుమంతురావు అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఆయన వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళ లకు విద్యను ప్రోత్సహించారని కొనియాడారు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

లీడ్ క్యాప్, సిడాప్ ఆధ్వర్యంలో శిక్షణ

కురిచేడు: జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెంది చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల ఆధ్వర్యంలో లిడ్ క్యాప్, సిడ్యాప్ ద్వారా వివిధ కోర్సుల్లో 45 రోజుల శిక్షణ ఇస్తున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.అర్జున్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. లెదర్ స్టిచ్చింగ్ ఆపరేటర్, లెదర్ ఫుట్‌వేర్, లెదర్ కట్టర్ ఫుట్‌వేర్‌లో 45 రోజుల పాటు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. శిక్షణ పొందేందుకు 21–45 సంవత్సరాలలోపు వారు అర్హుల న్నారు. ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, కుల ధ్రువీక రణపత్రం, పాస్‌పోర్టు సైజు ఫొటోలతో శిక్షణకు హాజరు కావాలని కోరారు. శిక్షణలో ఉచిత వసతి, భోజనం, వెల్కం కిట్టు ఇస్తారని, కనిగిరిలో శిక్షణ ఉంటుందని చెప్పారు. ఈ అవ కావాన్ని యువత సద్వినియోగం చేసు కోవాలని ఆయన కోరారు.

రేషన్ షాపుల వద్దే సరుకులు



మాట్లాడుతున్న తహసీల్దార్ లక్ష్మీనారాయణ

ముండ్లమూరు (కురిచేడు): జూన్ నుంచి రేషన్ షాపుల వద్దే సరుకులు ఇవ్వనున్నట్లు తహసీ ల్దార్ లక్ష్మీనారయణ తెలిపారు. ముండ్లమూ రులోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళ వారం రేషన్ డీలర్లతో ఆయన సమావేశమ య్యారు. డీలర్లంతా ఈ పాస్‌మిషన్, కాటాలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. రేషన్ షాపులు శుభ్రంగా ఉండేలా చూసుకోవాల న్నారు. జూన్ 1వ తేదీ ప్రారంభోత్సవ సెలబ్రే షన్లు గ్రాండ్‌గా ఉండాలని ఆదేశించారు. ధరలు, తూకం అన్ని సక్రమంగా ఉండాలని ఆయన ఆదేశించారు. డీలర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నేతకు మాజీ ఎమ్మెల్యే కేపీ పరామర్శ



స్వామిరంగారెడ్డిని పరామర్శిస్తున్న కేపీ నాగార్జునరెడ్డి

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ సీపీ నాయకుడు సూరా స్వామిరంగారెడ్డి అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం గిద్దలూరులోని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. మంగళవారం ఆయనను గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్ర మంలో నాయకులు మానం బాలిరెడ్డి, ఓబుల రావు, కృష్ణారెడ్డి, పాలుగుళ్ల నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రపాలెంలో పడకేసిన పారిశుధ్యం

- చినుకు పడితే రోడ్డుపైకి వర్షం నీరు
- పట్టించుకోని అధికార యంత్రాంగం

పుల్లలచెరువు: మండలంలోని ఎర్రపాలెంలో పారి శుధ్యం నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. గ్రామంలో ఎక్కడ చూసినా రహదారిపై నీరు చేరి ఉంటోంది. మురుగు కాలువల్లో కూడా నీరు పోవడం లేదు. దీంతో దోమల బెడద అధికమై ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. పారిశుధ్య పనులు చేప ట్టాలని పలు దఫాలు ప్రజాప్రతినిధులకు, అధికా రులకు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

తట్ట మట్టిపోస్తే ఒట్టు

గ్రామంలోని అంతర్గత రహదారులు దారుణంగా ఉన్నాయి. ఏ రహదారి చూసినా గుంతలు పడి దారుణంగా ఉన్నాయి. ఏ ప్రజాప్రతినిధీ తట్ట మట్టి పోసిన దాఖలాలు లేవని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు, వాహనదారులు ఈ రహదారుల్లో ప్రయాణం చేయాలంటే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని వాపోతున్నారు. ఎవరికి చెప్పుకున్నా ఫలితం లేదని, పంచాయతీ నిధులు లక్షలు ఖర్చు అవుతున్నా గ్రామంలో రహ దారులపై తట్ట మట్టికూడా పోయక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. వర్షాకాలం అయితే చెప్పే పని లేదని, రోజంతా బురదలో తిరగాల్సి వస్తుం దని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధి కారులు స్పందించి గ్రామంలో మౌలిక వసుతులపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు.



రోడ్డుపై చేరిన వర్షం నీరు



ఇళ్ల మధ్య మురుగు

పారిశుధ్యం మెరుగుపర్చాలి

ఎర్రపాలెంలో పారిశుధ్య చర్యలు మెరుగుపర్చాలి. వర్షాకాలంలో వర్షం నీరు ఎక్కడ పడితే అక్కడ నిలిచి ఉంటోంది. దీంతో దోమల బెడద ఎక్కువై వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. దీంతో పాటు రహదారులపై మట్టిపో యాల్సిన అవసరం ఎంతైనా ఉంది. – కె.వెంకటేశ్వర్లు, ఎర్రపాలెం



లక్షలు వెచ్చించి..లక్షణంగా వదిలేశారు!

దొనకొండ: లక్షలాది రూపాయలతో నిర్మించిన జెడ్పీ అతిథి గృహం నేడు నిరుపయోగంగా మారిం ది. దీంతో భవనం చుట్టూ చెట్లు మొలిచాయి. వాడకంలో లేక పోవడంతో తలుపులు, కిటికీలు తుప్పు పడుతున్నా అధికారులు చూస్తున్నారేగానీ పట్టించుకోవటం లేదు. ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో 1998లో రూ.20 లక్షల జెడ్పీ నిధులతో ఈ భవనాన్ని నిర్మించారు. దీన్ని వాడకపోవటంతో ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో అలంకారప్రా యంగా మిగిలింది. 2011లో ఎమ్మెల్యే డాక్టర్ బూచే పల్లి శివప్రసాద్‌రెడ్డి కొంతమేర సొంత నిధులు వెచ్చించి అతిథి గృహానికి మరమ్మతులు చేపట్టి కొద్ది రోజులు వినియోగించుకున్నారు. అనంతరం విద్యాశాఖకు భవనం లేకపోవటంతో ఆ శాఖకు సంబంధించిన అధికారులు వాడుకున్నారు. మరి కొన్ని రోజులు హౌసింగ్ అధికారులు సిమెంట్ గోడౌన్‌గా వినియోగించుకున్నారు. అప్పటి జెడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు దొనకొండకు విచ్చేసిన సమయంలో అతిథి గృహం వినియోగం కోసం నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారేగానీ అమలుకు నోచుకోలేదు. ప్రస్తుతం భవనం నిరుప యోగంగా మారి శిథిలావస్థకు చేరింది. పట్టిం చుకున్న నాథుడే లేకపోవటంతో వర్షాకాలంలో గొర్రెలు, మేకలు అందులో తోలుకుంటున్నారు. దొనకొండకు వచ్చే పాలకులు ఈ భవనాన్ని పట్టిం చుకోకుండా రైల్వే శాఖకు చెందిన అతిథి గృహాన్ని ఆశ్రయిస్తుంటారు. ఇప్పటికైనా పాలకులు, అధికా రులు స్పందించి ఈ భవనానికి మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తెచ్చేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



నిరుపయోగంగా జెడ్పీ అతిథి గృహం

ఆటిజం కేంద్రం మంజూరు

దర్శి (కురిచేడు): నియోజకవర్గ కేంద్రం దర్శికి ఆటిజం కేంద్రం మంజూరు చేసినట్లు జిల్లా సహిత విద్య సమన్వయకర్త పి.నాగేంద్రనాయక్, ఎంఈ ఓలు బి. రమాదేవి, కె.రఘురామయ్య తెలిపారు. మానసిక ఎదుగుదల లోప కారణంతో జన్మించిన విద్యార్థుల్లో ఆటిజం అనే సమస్య ఎక్కువగా ఉండ టంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మున్సిపాలిటీ పరి ధిలో ఒక కేంద్రం చొప్పున మొత్తం 127 కేంద్రాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఆటిజం సమస్యతో బాధపడుతున్న విద్యార్థుల్లో వారి ప్రవ ర్తనలో మార్పు తీసుకొచ్చేందుకు దగ్గరలోని ఏపీ మోడల్ స్కూల్‌కు ఆటిజం కేంద్రం మంజూరు చేసి నట్లు పేర్కొన్నారు. శాశ్వత భవన నిర్మాణానికి రూ.27.75 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం మోడల్ పాఠశాలలో గదిని కేటాయించి, స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ ఉపాధ్యాయుడు ఒకరు, మరియు ఇద్దరు రిసోర్స్ ఉపాధ్యాయుల్లో ఒకరు ఎమ్మెస్సీ సైకాలజీ చేసిన వారిని నియమిస్తారని తెలిపారు. రిసోర్స్ పర్సన్‌లు దర్శిలో నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా ఇద్దరు ఆటిజం పిల్లలను గుర్తిం చి వారి తల్లిదండ్రులకు కేంద్రం ఉపయోగం గురిం చి కౌన్సిలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌లు ఎం.శ్రీనివాసులు, జి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తున్న అధికారులు

వేర్వేరు ప్రాంతాల్లో యోగాంధ్ర



తాళ్లూరు: యోగాసనాల ప్రాముఖ్యత వివరిస్తున్న ఎంపీడీవో



కురిచేడు: యోగా చేస్తున్న అధికారులు

కురిచేడు: యోగాంధ్ర కార్యక్రమం కురిచేడులోని వైఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం నిర్వహించారు. ఎంపీడీఓ సతీష్‌బాబు, మండలంలోని పంచాయతీ కార్యద ర్శులు, సిబ్బందితో ఈ కార్యక్రమం నిర్వహిం చారు. యోగా శిక్షణను ఫిజికల్ డైరెక్టర్ విజయలక్ష్మి ఇచ్చారు. ఎంఈఓ ఆర్.వస్త్రానాయక్, పం చాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

పుల్లలచెరువు: యోగ దినోత్సవాన్ని జయ ప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ సచివాలయాల పరిధిలోని గ్రామాల్లోని ప్రజలకు యోగాపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో ఆసక్తి ఉన్న యువకుల ద్వారా యోగాకు సంబం ధించి పేర్లు నమోదు చేయించాలన్నారు. ప్రతి ఒక్కరూ యోగా దినోత్సవం రోజు పాల్గొనేలా చూడాలని, యోగా ఉపయోగాలు ప్రజలకు తెలి యచేసి కార్యక్రమం విజయవంతం అయ్యేలా చూడాలని ఆయన కోరారు.

దర్శి (కురిచేడు): కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు ఈ నెల 27 నుంచి 31 వరకు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కృష్ణమూర్తి తెలిపారు. రోజూ ఉదయం 7–8 గం టల వరకు మండల స్థాయిలో ఎంపిక చేసి రిజి స్టరైన 162 మంది యోగా ట్రైనర్లకు శిక్షణ ఇస్తు న్నట్లు తెలిపారు. జూన్ 3–5 వరకు రోజూ ఉదయం 7–8 గంటల వరకు మండల స్థాయిలో శిక్షణ పొందిన వారితో గ్రామ సచివాలయ పరి ధిలో సిబ్బందికి యోగా నేర్పించాల్సి ఉంటుంద న్నారు. సచివాలయం పరిధిలో రిజిస్టరైన గ్రామ సచివాలయ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, వెలుగు సిబ్బంది, ఉపా ధ్యాయులు ఇతరులకు శిక్షణ ఇస్తారని చెప్పారు.

తాళ్లూరు: యోగా చేస్తే మంచి ఆరోగ్యంతో జీవన విధానం మరింత ఉత్సాహంగా సాగుతుం దని ఎంపీడీఓ దారా హనుమంతురావు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం సచివాలయ సిబ్బందికి మండల స్థాయిలో యోగాం ధ్ర శిక్షణ ఇచ్చారు. ఎంపీడీఓ, యోగా అభ్యాస నిపు ణులు పాల్గొని యోగా ప్రాముఖ్యత వివరించారు. పలు యోగాసనాలు అభ్యసనం చేయించారు.

త్రిపురాంతకం: ప్రపంచ యోగ దినోత్సవంలో భాగంగా యోగాంధ్ర కార్యక్రమ శిక్షణ తరగతులు విజయవంతం చేయాలని ఎంపీడీఓ రాజ్‌కుమార్ కోరారు. స్థానిక జెడ్పీ హైస్కూల్లో ఉద్యోగుల కోసం యోగ శిక్షణ తరగతులు ప్రారంభించారు. యోగ శిక్షణలో ముందుగా శిక్షణ పొందిన వారు గ్రామాల్లో తిరిగి అందరికీ ఆరోగ్యంలో భాగంగా యోగా శిక్షణ ఇవ్వాలన్నారు. యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని, దీన్ని అంతా సది్వనియోగం చేసుకోవాలని కోరారు. డిప్యూటీ ఎం పీడీఓ రామసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి దాతృత్వం

తాళ్లూరు: మండల కేంద్రం తాళ్లూరు తూర్పుపాలే నికి చెందిన షేక్ నానరమ్మ (70) పుట్టుకతో అంధు రాలు. ప్రస్తుతం ఆమె దీనస్థితిని గమనించిన తాళ్లూరు పంచాయితీ కార్యదర్శి ఐవీ రమణారెడ్డి చలించి తక్షణమే స్పందించారు. ఆయన సొంత నిధులతో మంగళవారం నిత్యావసరాలు, దుస్తులు, ఇతర వంట సామగ్రి అందించారు. ఆమె ఉంటున్న రేకుల షెడ్‌కు విద్యుత్ కనెక్షన్ ఇప్పించి ఇంటి ముం దు వీధి కుళాయి ఏర్పాటు చేశారు. పుట్టుకతో అం ధురాలైనా ఆమె ధైర్యంగా జీవించడం ఆదర్శమని, ఆమెకు అందుబాటులో ఉంటూ ప్రతినెలా తన సొంత ఖర్చులతో వృద్ధురాలికి సౌకర్యాలు కల్పి స్తానని పంచాయతీ కార్యదర్శి ఆమెకు హామీ ఇచ్చి ధైర్యం చెప్పారు. పేద ప్రజలకు సాయం చేస్తున్న పంచాయతీ కార్యదర్శి ఐవీ రమణారెడ్డిని స్థాని కులు అభినందించారు.



వృద్ధురాలికి నిత్యావసరాలు అందిస్తున్న రమణారెడ్డి

విద్యుత్ స్తంభాల సమస్య కొలిక్కి..



రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్, విద్యుత్ శాఖ ఏఈలు

బేస్తవారిపేట: మండలంలోని పూసలపాడులో కర్నాటి చిన్న వెంకట సుబ్బారెడ్డి డీప్ బోరుకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను మరో రైతు పీకేశాడు. దీనిపై 'కక్షతో విద్యుత్ స్తంభాలు పెకలింపు' శీర్షికన 'సాక్షి'లో ఈ నెల 26న ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. తహసీల్దార్ జితేంద్రకు మార్, విద్యుత్ శాఖ ఏఈ సన్యాసిరావు, సర్వేయర్ నాగేశ్వరరెడ్డి సంఘటన జరిగిన పొలం వద్దకు వెళ్లి సంబంధిత రైతులతో మాట్లాడారు. స్తంభాలు పెక లించిన రైతు పొలం కిందవైపు నుంచి మరో స్తం భం అదనంగా ఏర్పాటు చేసేలా ఒప్పించారు. కార్యక్రమంలో వీఆర్వో సయ్యద్ హుషం, విద్యుత్ లైన్‌మెన్లు పాల్గొన్నారు.

అంధకారంలో పోలవరం



చీకట్లో ఉన్న ఇళ్లు

- ఇబ్బందుల్లో ప్రజలు

ముండ్లమూరు (కురిచేడు): మండలంలోని పోల వరం అంధకారంలో మగ్గుతోంది. విద్యుత్ శాఖ అధికారులు ముందస్తు సమాచారం లేకుండా ఇష్టారీతిన విద్యుత్ కోతలు విధిస్తుండటంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. వేసవి కాలం కావడంతో రాత్రి వేళ విద్యుత్ సరఫరా లేకపోవటంతో చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో నీటి కోసం పశువులు, ప్రజలు గొంతు తడుపుకునేందుకు గుక్కెడు నీరు రాక ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళ విద్యుత్ సరఫరా లేకపోవడంతో గ్రామం అంతా గాడాం ధకారంలో మగ్గుతోంది. ఏ వైపు నుంచి ఎవరు కొత్తవారు వచ్చి ఏం చేస్తారో అనే భయాందోళ నలు గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. రోజు మొత్తం మీద కనీసం రెండు,మూడు గంటల పాటు కూడా విద్యుత్ సరఫరా జరగటం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికై నా విద్యుత్ శాఖ అధికారులు పోలవరం గ్రామానికి రాత్రి వేళ విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



యడవల్లిలో రేపటి నుంచి ధ్వజస్తంభ ప్రతిష్ట ఉత్సవం

రాచర్ల: మండలంలోని యడవల్లి గ్రామంలో లక్ష్మీచె న్నకేశవస్వామి ఆలయ ధ్వజ స్తంభ ప్రతిష్ట మహో త్సవం ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు నిర్వ హించనున్నట్లు కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు శనివారం మధ్యాహ్నం ధ్వజ ప్రతిష్ట, సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోలాట ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

జూన్ 1న తిరుమలనాథస్వామి మూడో వార్షికోత్సవం

మార్కాపురం టౌన్: పెద్దదోర్నాల మండలం యడ వల్లి గ్రామ సమీపంలో ఉన్న తిరుమలదేవుని కొం డపై వెలసిన బాల తిరుమలనాథస్వామి ఆలయ తృతీయ ప్రతిష్ఠ వార్షికోత్సవాలు జూన్ ఒకటో తేదీన నిర్వహించనున్నట్లు మందిర ప్రధాన కార్యదర్శి గోపాలుని హరిహరరావు, కమిటీ మెం బర్ వెలుదండ శ్రీనివాసరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఒకటో తేదీ ఉదయం 9 నుం చి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి భూదేవి వెంకటేశ్వరస్వామి కల్యాణం, అనంతరం అన్న దానం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

పవనసుతునికి ప్రత్యేక పూజలు

మార్కాపురం: మార్కాపురం మండలం బొడిచర్ల గ్రామంలో హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగం గా 6వ రోజు మంగళవారం స్వామివారికి సుప్రభా తం, ఆకుపూజ, హనుమాన్ చాలీసా పారాయణం, అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం ఆల యంలో సీతారామ కల్యాణ మహోత్సవాన్ని అంగ రంగ వైభవంగా నిర్వహించారు. మంగళ హారతి, పూర్ణాహుతి అనంతరం భక్తులకు అన్న సంతర్పణ చేశారు. సాయంత్రం స్వామివారి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ ఈఓ చెన్నకేశవరెడ్డితో పాటు పలువురు గ్రామ కమిటీ ప్రతినిధులైన ఆడిటర్ గొలమారు నారాయణరెడ్డి, రంగారెడ్డి, నూనె శ్రీనివాసరెడ్డి, హనుమంతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ సరుకులు డీలర్ల వద్దే పంపిణీ

అర్ధవీడు: రేషన్ కార్డుదారులకు జూన్ ఒకటో తేదీ నుంచి నిత్యావసర సరు కులు రేషను డీలర్ల ద్వారా పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ చిలకల నాగా ర్జునరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎండీయూ వాహనాలను ప్రభుత్వం నిలిపివేసిందని పేర్కొన్నారు. రేషన్ దుకాణాల పరిధిలో 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల మధ్యలో రేషను డీలర్ ద్వారా సరుకులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రేషన్ దుకాణాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు సరుకులు పంపిణీ చేస్తారని స్పష్టం చేశారు.

గ్రామ సచివాలయాల తనిఖీ

కొమరోలు: మండలంలోని నల్లగుంట్ల, దద్దవాడ గ్రామ సచివాలయాలను ఎంపీడీఓ మస్తాన్‌వలి మంగళవారం తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీల్లో సమస్యల పరిష్కారంపై సిబ్బందితో చర్చించి సూచనలిచ్చారు. యోగాంధ్ర సర్వే పురోగతిపై ఆరా తీసి సకాలంలో పూర్తి చేయాలని చెప్పారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

బేస్తవారిపేట: విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని గ్రంథపా లకుడు పీవీ సుబ్బారెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక గ్రంథాలయం లో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. లైబ్రేరియన్ మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుంచే రోజూ యోగా, ధ్యానం చేయడం ద్వారా చదు వుపై ఏకాగ్రత పెరుగుతుందన్నారు. నీతి కథలు చదివించడంతోపాటు డ్రాయింగ్, చదరంగంపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పీవీ గురుస్వామి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేద్దాం

- మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

గిద్దలూరు రూరల్:

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేద్దామని ఆ పార్టీ గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కేపీ నాగా ర్జునరెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం పార్టీ నాయ కులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ శ్రేణులు ఐకమత్యంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని చెప్పారు. జగనన్న పాదిలిలో తల పెట్టిన పోరుబాట కార్యక్రమం వాతావరణం అను కూలించకపోవడం వల్ల వాయిదా పడిందని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజల సమస్యలపై ఎలాంటి నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి కలిసి మెలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జాయింట్ సెక్రటరీగా నియమితులైన రాచర్ల మం డలానికి చెందిన బద్దీటి ప్రవీణ్‌కుమార్ మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డికి కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మానం బాలిరెడ్డి, ఓబులరావు, డాక్టర్ భూమా నరసింహారెడ్డి, దేవదానం, చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పాలుగుళ్ల నరసింహారెడ్డి, సీఆర్ఐ మురళి, పగడాల శ్రీరంగం, క్రిష్టారెడ్డి, గర్రె సత్యనా రాయణ, ఎదురు శ్రీనివాసరెడ్డి, భాస్కర్‌రెడ్డి తది తరులు పాల్గొన్నారు.